# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 05-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:63 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## భారత్ అమ్ములపొదిలో 'ఇగ్లా-ఎస్'లు...

భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా కీలక అడుగు పడింది. పొరుగు దేశాల నుంచి పొంచి ఉన్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా స్వల్ప శ్రేణి వాయు రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకునేందుకు భారత్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రష్యా నుంచి అత్యాధునిక ఇగ్లా-ఎస్ వెరీ షార్ట్

## దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను
# విస్మరించారు..

### ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభంపై హామీ

- గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టిందన్న ఉత్తమ్
- గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.



## ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్
# అమర్‌ప్రీత్ సింగ్ భేటీ

- ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం
- ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం

న్యూఢిల్లీ,మే4,(నిజం చెపుతాం) ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది.

## తెరుచుకున్న బద్రీనాథ్
# ఆలయ ద్వారాలు



- ఉదయం 6 గంటలకు తెరుచుకున్న ఆలయ ద్వారాలు
- ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి భక్తులపై పుష్పవర్షం
- బద్రినాథుడికి సీఎం పుష్కర్ ధామి ప్రత్యేక పూజలు


మే4,(నిజం చెపుతాం) చార్‌ధామ్ యాత్రలో కీలకమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. ఈరోజు ఉదయం సరిగ్గా 6 గంటలకు ఆలయ తలుపులను తెరిచారు. ఈ సందర్భంగా హెలికాప్టర్‌పై నుంచి భక్తులపై పుష్పవర్షం కురిపించారు. బద్రీనాథ్ తలుపులు తెరిచిన వెంటనే గత ఆరు నెలలుగా వెలుగుతున్న అఖండ జ్యోతిని చూసేందుకు దేశ, విదేశాల నుంచి దాదాపు పదివేల మందికిపైగా భక్తులు బద్రీనాథ్ ధామ్ చేరుకున్నారు.

## భారత భద్రతా బలగాల అదుపులో పాకిస్థాన్ రేంజర్

మే4,(నిజం చెపుతాం) రాజస్థాన్‌లో భారత్ - పాకిస్థాన్ సరిహద్దు వద్ద పాక్ ఆర్మీ రేంజర్ ఒకరు బీఎస్ఎఫ్ జవాన్లకు పట్టుబడ్డారు. అతన్ని వెంటనే కస్టడీలోకి తీసుకున్నామని బీఎస్ఎఫ్ తెలిపింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో పాక్ ఆర్మీ అధికారి ఒకరు సరిహద్దు దాటి భారత భూభాగంలోకి ప్రవేశించాడు. అంతేకాకుండా భారత సరిహద్దు గార్డులను, పోలీసులను కనపడగానే దుర్భాషలాడాడు.



## ప్రజలు కోరుకునేది ప్రధాని మోదీ నాయకత్వంలో
# జరుగుతుంది...



- భారత్‌పై దుష్ట దృష్టి సారించేవారికి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత
- సరిహద్దు రక్షణకు సైన్యంతో కలిసి పనిచేస్తానని స్పష్టీకరణ
- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు
- దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే స్పందన ఉంటుందని పరోక్ష సూచన
- మీరు కోరుకున్నది జరుగుతుంది: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా

న్యూఢిల్లీ,మే4,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు. భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే" అని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్
# గిరిజా ప్రియదర్శిని మృతి



- ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో అనారోగ్యంతో తుది శ్వాస
- 2022 మార్చి 24న హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరణ
- సోమవారం జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు
- తాత్కాలిక సీజే, న్యాయమూర్తులు, న్యాయవాదుల సంతాపం
- ఆమె వయసు 61 సంవత్సరాలు...

హైదరాబాద్,మే4,(నిజం చెపుతాం తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని (61) ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆమె వయసు 61 సంవత్సరాలు. జస్టిస్ ప్రియదర్శిని భౌతికకాయాన్ని హఫీజ్‌పేటలోని ఆమె నివాసంలో ఉంచారు. అంత్యక్రియలు సోమవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. 1995లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన జస్టిస్ ప్రియదర్శిని, విశాఖపట్నంలో సివిల్, క్రిమినల్, లేబర్ లా, వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2008 నవంబర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికై న్యాయ సేవలో చేరారు.



## ఏపీలో అకాల వర్ష బీభత్సం...

### - ఇద్దరు మృతి

అమరావతి,మే4,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా బాపట్ల జిల్లాలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.పిడుగుపాటుకు ఇద్దరి బలిబాపట్ల జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ఆకస్మిక వర్షం, ఉరుములతో పాటు పిడుగులు పడటంతో ఈ విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# తుపాకీ వీడితేనే మావోలతో చర్చలు సాధ్యం

- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- ఆపరేషన్ కగార్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టీకరణ
- ఆపరేషన్ 'కగార్' ఆగదు... మావోయిస్టులతో మాటల్లేవ్: తేల్చి చెప్పిన బండి సంజయ్



హైదరాబాద్,మే4,(నిజం చెపుతాం) దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. "తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడాలు లేవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు.

## ప్రభుత్వ వైఖరి విద్యార్థులకు
# శాపంగా మారింది

- పరీక్షల ఆలస్యంపై హరీశ్‌రావు ఆవేదన
- పరీక్షల జాప్యంతో విద్యార్థులకు అర్హత నష్టం జరుగుతోందని ఆందోళన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,మే4,(నిజం చెపుతాం) రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు.పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల చివరి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

### -రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



డిండి మే4, నిజంచెపుతాం :డిండి మండలం ఖానాపురం గ్రామంలో నేడు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,మాధవరం జనార్ధన్ రావు, సూదిని కృష్ణా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బొడ్డుపల్లి జయంత్, రాం రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరామ్, వడ్త్యా బాలు, నారయ్య,శ్రీనివాస్ రెడ్డి, భాష,శేఖర్, నర్సింహ రెడ్డి,ఐలయ్య, వెంకట్ నారి,తదితరులు ఉన్నారు.

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ...





### - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 04(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మహనీయుల విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాత ఆర్థిక,రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయిన మహనీయులు డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ అని అన్నారు. ఆనాడు వ్యతిరేకిస్తూ...దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు దళితులు గిరిజన వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక, సౌర్వభౌమాధికారాన్ని పట్టించుకోనిందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారాని. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,పార్టీలకతీతంగా కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఐడియా శ్రీనివాస్ కు సన్మానం



ఆలేరు మే 4 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సముద్రాల (ఐడియా) శ్రీనివాసును బిజెపి ఆలేరు పట్టణ శాఖ అధ్యక్షుడు నందగంగేష్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు శ్రీనివాస్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమన్ నరేందర్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,సుక్కరాజు,పాస్ కంటి సోమయ్య,ఎలగందుల రమేష్,మక్ సూద్,ద్వారపు రమణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆద్య డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం

మోటకొండూరు: మే 04(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల పట్టణ కేంద్రంలోని ఆదివారం రోజున ఆద్య డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మోటకొండూర్ మండల పరిధిలో గల ప్రజలు ఈ డయాగ్నస్టిక్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అని మండల ప్రాంత ప్రజలను కోరారు. అనంతరం డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కె.శ్రీకర్,హరీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఐకెపి సెంటర్లను సందర్శించిన ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్,మే4(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం,డి.నాగారం,అల్లాపురం,ఎనుగంటి తండా గ్రామలలో ఐకేపీ సెంటర్లలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ రైతులు,హమాలి మరియు మహిళా సంఘ సభ్యులతో మాట్లాడుతూ..వచ్చే రెండు,మూడు రోజులు వర్ష సూచన ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలని అలాగే కాంటలలో ఎలాంటి లోపాలు లేకుండా రైతులను మోసం చేయవద్దని సూచించారు. తుకాలు ఒక బస్తాలో 41 కేజీ లు పెట్టి,తూకం చెయ్యగానే వెంటనే లోడింగ్ చెయ్యాలన్నారు. తేమ16నుండి 17 వరకు వచ్చేటట్లు చూసుకోవాలన్నారు. రైతులువరి దాన్యం కొనుగోలు చేసే కృష్ణ సంఘ మహిళలకు సహకరించాలని కోరారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నాయి కాబట్టి రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలని కోరారు. రైతులు మధ్యతరగతి దళారులకు ధాన్యం అమ్మకూడదని,ఎ ధాన్యానికైనా 2320 రూపాయల ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,ఎఎంసి డైరెక్టర్లు కరంటోతు శంకర్ నాయక్,ఎండీ గౌస్ ఖాన్,పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ వెంకట్,గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు,చందు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 04(నిజం చెపుతాం)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,శ్రామిక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని,ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండులు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సుందరయ్య భవన్ లోని ప్రజా సంఘాల ఆఫీసులో జరిగిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు ల సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ...వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పని గంటల పెంపుతో పాటు ఇప్పటివరకు చట్ట ప్రకారం పొందుతున్న సౌకర్యాల నుండి కార్మికులను దూరం చేయనున్నదని అన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కు తీసుకుంటున్నట్టే తీసుకుని తిరిగి వాటిని అమలు చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తుందని అన్నారు. ఇవే గనుక అమలు జరిగితే రైతులు తమ భూముల్ని వదిలిపెట్టి ఆ భూముల్లోనే కూలీలుగా మారి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయాల్సి ఉంటుందని అన్నారు. విద్యుత్ సవరణలు తీసుకొచ్చి సామాన్య, మధ్యతరగతి ప్రజల పైన బారాలు వేసేందుకు విద్యుత్తు సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. పౌర సమాజానికి సంబంధించి కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చి పోలీస్ వ్యవస్థకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు కావలసినటువంటి చట్ట సవరణలు చేశారని గుర్తు చేశారు. సామాన్యులు, పేదలపై భారాలు మోపుతూ ధనవంతులకు,కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీలుస్తుందని అన్నారు. ఉద్యమాలు చేస్తున్నటువంటి ప్రజాసంఘాలపైన, ప్రశ్నించే మేధావుల పైన ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ప్రజలను,కార్మికులను ఐక్యంగా ఉండనీయకుండా మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతూ విభజన రాజకీయాలు చేస్తుందన్నారు. మతం పేరుతో,కులం పేరుతో,దేవుడి పేరుతో సెంటిమెంట్ రాజకీయాలు చేస్తుందని అన్నారు. మెజారిటీ ప్రజల పైన భారాలు వేస్తూ,మైనారిటీలుగా ఉన్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు సమస్త ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్రానికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

చౌటుప్పల్,మే4 (నిజం చెపుతాం): మే1 న దేశ రాజధాని ఢిల్లీలోని మినీ బాక్సాఫీస్ వారి ఆధ్వర్యంలో "25 వ దాదా సాహెబ్ పాల్కె అవార్డు ఫెస్టివల్" సందర్భంగా చౌటుప్పల్ కు చెందిన చిరందాసు ధనుంజయ నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జీవిత చరిత్ర డాక్యుమెంటరీ చిత్రానికిబెస్ట్ డైరెక్టర్ అవార్డు మరియు"ది అవార్డు 1996" అను లఘు చిత్రానికి జూరీ అవార్డు"బెస్ట్ సోషల్ ఆవారానెస్" నిర్మాతగా చిరందాసు ధనుంజయ గారి సంస్థ "ఉమభవానీ ఎంటర్ప్రైజెస్ కు రాంబాల్ సంస్థ డైరెక్టర్ చేతుల మీదుగా మే3 శనివారం రోజున ఢిల్లీలోని వారి ఆఫీస్ లో ఈ అవార్డులు అందజేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్,మే 4 (నిజం చెపుతాం):పిఎసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఏఎంసి చౌటుప్పల్,డి.నాగారం ధాన్యం వరి కొనుగోలు కేంద్రాలను ఆదివారం సంఘ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి సందర్శించారు. ఆయా కేంద్రాలలోని రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందునవరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు,హమాలిలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కాంట వేసిన బస్తాలను కేటాయించిన రైస్ మిల్లులకు బస్తాలను పంపించాలని సూచించారు. రైస్ మిల్లర్లు లారీలను దిగుమతి చేసుకొని, కొనుగోలు కేంద్రాలకు పంపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.రమేష్ సెంటర్ ఇన్చార్జిలు బి.అనిల్,ఎం.మహేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంగం నాయకులు.

తుర్కపల్లి, మే 04(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల కంఠ మహేశ్వర స్వామి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి, శాలువాతో సత్కరించామని యాదాద్రి భువనగిరి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిదులకు తోడు మరో ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాయపల్లి కంఠమహేశ్వర స్వామి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజ్ గౌడ్, పాల బాల్ శెట్టి గౌడ్, బైరి ఆంజనేయులు గౌడ్,ఎరుకల స్వామి గౌడ్, కొండం వెంకటేష్ గౌడ్,పాల సత్తయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఘన సన్మానం

సంస్థాన్ నారాయణపురం,మే04,(నిజం చెపుతాం):తెలుగు సంస్కృతి సాహితి ఆధ్వర్యంలో హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభలో నిర్వహించినటువంటి సంస్కృతిక కార్యక్రమంలో నరేష్ డాన్స్ అకాడమీ నుంచి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులు నృత్య ప్రదర్శన చాలా చక్కగా చేయగా అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ నృత్య ప్రదర్శనలో విద్యార్థులుభోగ వైష్ణవి,సిలువేరు తపస్య,అలిసేరు ఉజ్వల,పొట్ట ప్రేమ్ భార్గవ్,గొల్లూరి శివ సాయి,పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు





నకిరేకల్ మే 4 ( నిజం చెపుతాం) నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం నూతన గృహప్రవేశం కార్యక్రమానికి హజరై శుభాకాంక్షలు తెలియజేసిన.మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, %భూజజ% ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి, పలువురు రాజకీయ నేతలు, ప్రముఖులు, నియెజకవర్గ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

# ఘనంగా జన్మదిన వేడుకలు

**- పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు పండ్లు మరియు భోజన పంపకం**

చింతపల్లి మే 4 నిజం చెపుతాం. చింతపల్లి మండల పరిధిలోని వృద్ధాశ్రయంలో కుర్మేటి ప్రణయ్ కి ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ఉన్న వృద్ధాశ్రయం లో వృద్ధులకు పండ్లు మరియు భోజన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్,కుర్మేటి రాములు,చింటు,అఖిల,జగన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పెయింటింగ్ వర్కర్స్ మొదటి మహా సభను జయప్రదం చేయండి...




హుజూర్ నగర్ ఏప్రిల్ 4 నిజం చెపుతాం న్యూస్పట్టణంలో రేషన్ కార్డు లేని కార్మికులకు కొత్త రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని సొంత ఇల్లు లేని పెయింటర్లకు ఇండ్లు మంజూరు చేయాలని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సిఐటియు శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బహుళ అంతస్థులకు రంగులు దిద్దే కార్మికులకు రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు వస్తాయని ఆశించిన రాలేదని ఇప్పటికైనా రేషన్ కార్డులు అర్హులకు అందించాలని, పట్టణ పరిధిలో రామస్వామి గుట్టవద్ద నిర్మిస్తున్న ఇండ్లను అర్హులైన కార్మికులకు మంజూరు చేయాలని, వెల్ఫేర్ బోర్డులో పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేసుకొని రెన్యువల్ కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వమే రెన్యువల్ చేయించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెయింటింగ్ కార్మికులు అమరబోయిన నాగేంద్రబాబు భరతం రాజేష్, అనబత్తుల శ్రీను, ఇంటి నాగరాజు,తూరక నరేష్, పెదకాసు సారయ్య, కాసరపు నరేష్ నాయుడు సుందరయ్య నగర్ సూర్య తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అ"పూర్వ" కలయిక...

**- 2009-2010 క్లాస్మేట్స్ 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు.**

నేరేడుచర్ల,మే 04(నిజం చెపుతాం న్యూస్):తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పెంచికల్ దీన్న ప్రభుత్వ పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య, కరీం,ఉమాశంకర్,చిన్నయ్య, చంద్రశేఖర్,వెంకట్ నారాయణ నాయక్,సువర్ణ,కాటయ్య, వెంకట మహేష్,శ్రీనివాస్,శ్రీను, శంకర్ నాయక్,ఎండి హసీన్, విజయ్ కుమార్,చైతన్య, లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని, జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత



కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని, ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములోఅధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ బాధితురాలికి రేషన్ పంపిణీ

**- రిటైర్డ్ ఉపాధ్యాయుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సాయం అందించారు.**



నేరేడుచర్ల మే 4( నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్యగూడెంలో నివసిస్తున్న క్యాన్సర్ బాధితురాలు నన్నేపంగ కమలమ్మకు లయన్స్ క్లబ్ నేరేడుచర్ల తరఫున మానవతా దృక్పథంతో ఆదివారం వారి నివాస గృహం దగ్గర సహాయం చేయడం జరిగింది. క్లబ్ సీనియర్ సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో కమలమ్మకు నెలకు సరిపడే కిరాణా మరియు బియ్యం అధ్యక్షులు జీలకర్ర రామస్వామి గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు పేదలకు తోడుగా నిలుస్తుంది. కమలమ్మ కుటుంబానికి అవసరమైనంతవరకు మేము అండగా ఉంటాం,'అని వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సుంకరి క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు లాయర్ విశ్వనాథం, చిలక రాజు, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి





హుజూర్ నగర్ ఏప్రిల్ 4 నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి మహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పం మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీ లేని రుణాలు ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతర కృషివిద్యార్థి యువతకు ఉపాధి కల్పనకై ఐ. టి.ఐ,అడ్వాన్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు12 కోట్లతో జూనియర్, డిగ్రీ కళాశాలల కొత్త భవనాల నిర్మాణంవేల కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణాలుచివరి అంచు వరకు సాగు నీరు అందించేందుకు చర్యలువందల కోట్లతో మారు మూల గ్రామాలకు రహదారుల నిర్మాణాలుఇందిరమ్మ ఇళ్ల మంజూరు పారదర్శకంగా ఉంటుందిఅర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలుసన్న బియ్యం పంపిణీ ఇక్కడ ప్రారంభం కావడం చారిత్రాత్మక సందర్భంమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిహుజుర్నగర్ లో కళ్యాణాలక్ష్మి/షాధి ముబారక్ చెక్కుల పంపిణీ 231 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 30 లక్షల పంపిణకాంగ్రెస్ ప్రభుత్వ హయంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రతీ ఒక్కరు విధిగా భాగస్వామ్యం కావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాలకు చెందిన ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారుతన జీవితాన్ని ప్రజా జీవితానికి అంకితం చేసి నిబద్ధత, నిజాయితీతో పారదర్శకంగా ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతున్నానని ఆయన అన్నారుఆదివారం ఉదయం హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని 231 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ/షాధి ముబారక్ పథకంలో భాగంగా రెండు కోట్ల ముప్పయి లక్షల రూపాయల చెక్ లను ఆయన లబ్ధిదారులకు అందజేశారుఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూమహిళల జీవితాలలో వెలుగులు నింపడం ప్రభుత్వ సంకల్పమని ఆయన పేర్కొన్నారు మహిళలను సుసంపన్నం చేసేందుకే వడ్డీలేని రుణాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారుఈ ప్రాంత విద్యార్థి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు వీలుగా ఇక్కడ ఐ.టి.ఐ తో పాటు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ను నెలకొల్పినట్లు ఆయన వివరించారుఅంతే గాకుండా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను హుజుర్నగర్ లో 7.50 కోట్ల వ్యయంతో జూనియర్ కళాశాల భవనం,4.50 కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలను నిర్మిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారుహుజుర్నగర్, కోదాడ ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకే వేల కోట్ల వ్యయంతో ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందుకు గాను త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారుచివరి అంచు వరకు సాగు నీరు అందించాలని నీటిపారుదల రంగంపై పెట్టె ప్రతి పైసా రైతాంగానికి ఉపయోగ పడాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.పెరుగుతున్న రవాణాకు తగిన రీతిలో మారుమూల గ్రామాలలో వందల కోట్లు వెచ్చించి రహదారుల నిర్మాణం చేపట్టామని ఆయన గుర్తు చేశారుహుజుర్నగర్ పట్టణంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 2,000 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని అధికారులను ఆయన ఆదేశించారులబ్ధిదారులు మొత్తానికి మొత్తంగా హుజుర్నగర్ పట్టణంతో పాటు హుజుర్నగర్ మండలానికి చెందిన వారై ఉండాలని ఆయన సూచించారుఅయితే ఇళ్ల కేటాయింపులలో ఎటువంటి వత్తిడికి లొంగొద్దని పూర్తిగా పారదర్శకంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు మిగిలిన మండలాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు అందించే ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుందని ఆయన ప్రకటించారుఅర్హులైన నిరుపేదలకు ఉచితంగా అందించే సన్న బియ్యం పంపిణీ హుజుర్నగర్ లో ఉగాది పర్వదినం రోజున ప్రారంభించడం ముమ్మాటికీ ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా ఆయన అభివర్ణించారుఅటువంటి అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి తాను మంత్రిగా విధులు నిర్వర్తించడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాన్నారురాష్ట్ర జనాభాలో 84 శాతానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదోళ్ల జీవితాల్లో వెలుగులు నింపడం మించిన సంక్షేమ పథకం మరోటి ఉండదన్నారు యావత్ భారతదేశంలో ఈ తరహా కార్యక్రమం ఒక్క తెలంగాణా రాష్ట్రంలో అదీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభం కావడం విశేషమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు


# జాతీయ రహదారిపై చిల్లేపల్లి దగ్గర ఉన్న టోల్ గేట్ యాజమాన్యానికిధన్యవాదాలు

నేరేడుచర్ల మే, 4(నిజం చెపుతాం న్యూస్): టోల్గేట్ మేనేజర్ ఇబ్రహీం కి ధన్యవాదాలు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో వారికి టోల్గేట్ ఫ్రీ ఇచ్చినందుకు గాను టోల్గేట్ మేనేజర్ ఇబ్రహీం గారికి అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ బిజెపి సిపిఎం సిపిఐ జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూకల సందీప్ రెడ్డి, బచ్చలకూరి ప్రకాష్, దొండపాటి అప్పిరెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, మద్రు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్, గోపిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు



# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





గరిడేపల్లి మే 4 (నిజం చెపుతాం) గౌడ జాతి ముద్దు బిడ్డ బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీని ఆదివారం రోజు పొనుగోడు గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా అనంతు కర్ణాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నెలపట్ల అశోక్ గౌడ్, కోశాధికారి పోలంపల్లి మహాఆంజనేయులు గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస బ్రతుకులు వొద్దని బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పన్నెండు మంది సైన్యాన్ని పన్నెండు వేల మంది సైన్యంగా ఏర్పర్చి, మొఘలాయి పెత్తనాన్ని ధిక్కరించి, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ఘనుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. సమ సమాజ స్థాపన కోసం తన ప్రాణాన్ని తేజించిన గొప్ప పోరాట యోధుడన్నారు. గోల్కొండ కోటని ఏలిన బహుజన చక్రవర్తి విగ్రహ నిర్మాణ ఏర్పాటు గౌడ మరియు బహుజన సమాజం అధికంగా కలిగిన పొనుగోడు గ్రామంలో ఏర్పాటుకు కృషి చేయడం మా అదృష్టంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పడిన కమిటీలో గౌరవ అధ్యక్షులు బత్తిని రాంబాబు, చామకూరీ అంజి, ఉపాధ్యక్షులు కానుగు గురుస్వామి, విరమల్ల సాయి, మండవ రవి, కార్యదర్శులుగా బండి విజయ్, రాయికింది గురునాథం, గుడిపూరీ శోభన్, సంయుక్త కార్యదర్శులుగా అనంతు శ్రీనివాస్, సోమగాని వెంకన్న, కార్యవర్గ సభ్యులు మెలుసు ఉపేందర్, బత్తిని శివ,బూర రవి, పోలంపల్లి సైదులు, కారింగుల సతీష్, అనంతు సతీష్, మామిడి నాగరాజు, నెలపట్ల సైదులు, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన నాయకులు అంజనేయులు, నాగయ్య, మహేష్, గోపి,అజయ్, గురుస్వామి, వీరస్వామి, శివ, గురుస్వామి, బాల సైదులు, పవన్, నవీన్, రాకేష్, వీరబాబు, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**- ప్రిన్సిపాల్ జంపాల ప్రసన్న కుమారి**



గరిడేపల్లి మే 4 (నిజం చెపుతాం) గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జంపాల ప్రసన్న కుమారి ఆదివారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్ నందు ఎంపీసీ, బీపీసీ, సీఈసీ మరియు యంఈసీ గ్రూపులకు 40 చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు, పూర్తి వివరాలకు %ట్ట్రజూ://183.82.97.97/ఎర్స్త్ర% అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు ఫారాన్ని డౌన్లోడ్ చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవటానికి ఎటువంటి ఫీజు లేదని ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు తేదీ 5/5/2025 నుండి 20/5/2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ మంజూరు చేయాలి

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**




గరిడేపల్లి మే 4 (నిజం చెపుతాం) రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి ఇండ్లను ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గరిడేపల్లి మండలం లోని పొనుగోడు గ్రామం లో సిపిఐ పార్టీ గ్రామ శాఖా మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం లో వున్న తెరాస ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇవ్వలేదని, ఆ కారణంగా లక్షలమంది పేదలు, వానకు కురిసే, ఎండకు ఎండే ఇండ్లలో బిక్కు బిక్కు మంటూ నివసిస్తున్నారని, తుపాన్ వచ్చిందంటే కుటుంబం మొత్తం వర్షంలోనే వుండే పరిస్థితి వున్నదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం లో వున్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇస్తోందని, అవి అర కొరగా కాకుండా అర్హులైన అందరికి ఇవ్వాలని, పేదవారికి, అసలు ఇండ్లు లేక నిరాశ్రయులుగా వున్న వారికి మొదటి ప్రాదాన్యతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు. అనంతరం గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట యోధులు, పొనుగోడు మాజీ సర్పంచ్, తన యావదాస్తిలో తన పిల్లలతో సమానం గా పార్టీ కి పంచి ఇచ్చిన ఆదర్శమూర్తి, అమరజీవి కామ్రేడ్ అనుమాల లింగయ్య స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ మహాసభ లో రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు, బోధ వీరారెడ్డి, వేశాల సత్యనారాయణ, అనుమల విజయ్ కుమార్, బాల్తు పుల్లమ్మ, బిక్షం, వెంకటప్పయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు అయిన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



జన్నారం , మే 4 , (నిజం న్యూస్):- జన్నారం మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షులు కొండుకురి ప్రభుదాస్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ జన్నారం మండలంలో ప్రతీ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుండా, ఇందిరమ్మ కమిటీలు అని అధికార పార్టీ నాయకులు పెత్తనం చూపిస్తూ,నిబంధనలు పాటించకుండా పైరవీలు చేస్తూ బంధువులకు, కార్యకర్తలకే ప్రాధాన్యం ఇస్తున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుందని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం జరుగుతుంది అని,అధికార పార్టీ లో ముఖ్యమైన నాయకులు వారికి ఎలాంటి పదవులు లేకున్నా వారే పెత్తనం చూపించడం ఏంటి అని వారు అన్నారు. వెంటనే అధికారులు నాయకులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని,లేకుంటే ప్రజల కోసం ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు జంగం రవి, ముల్కల్ల రమేష్, కొండుకురి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# గద్దర్ అన్న ఐకాన్ అవార్డ్ అందుకున్న చింతగూడ వాసి



జన్నారం , మే 04 , (నిజం న్యూస్):- హైదరాబాద్ లో బీఎం బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో శనివారం సాయి ఆలేఖ్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గద్దర్ అన్న ఐకాన్ అవార్డ్ 2025 జానపదం మా ప్రాణ పదం అవార్డు అందుకున్న జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన కొండుకూరి రాజు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి,పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్,తెలంగాణా ఉద్యమ జేఏసీ నాయకులు కవి గాయకుడు దరువు అంజన్న చేతుల మీదుగా ఘనంగా సన్మానించి,సత్కరించి అవార్డ్ అందుకున్న కొండుకూరి రాజు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేసిన ఆలేఖ్య సాంస్కృతిక సేవ అక్క ఉపదుష్ట అరుణ అశోక్ లకు కృతజ్ఞత ఉద్యమ కళాభివందనాలు తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి సిఐలు వెంకట రాములు, అంజయ్య...





గండిపేట్, మే 4 (నిజం చెపుతాం): పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ వెంకట రాములు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య పిలుపునిచ్చారు. ఈనెల 7న లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవానికి అమ్మవారి పూజలో పాల్గొనాలని, సాయంత్రం శోభాయాత్రలో హాజరుకావాలని ఇన్స్పెక్టర్లను సంఘం నిర్వాహకులు ఆహ్వానించారు. అయితే లంగర్ హౌస్ ఇన్స్పెక్టర్ వెంకట రాములు తో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్యను కలిసి సన్మానించి, ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు వెంకట మాథూర్ గుప్త, మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్త, లక్ష్మణ్ గుప్త, శంకర్ గుప్త సిఐలను కలిసిన వారిలో ఉన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మే 4( నిజం చెపుతాం)బీ గంజ్ లో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు నేత మన్నే జానకి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ,చలివేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...పట్టణంలోని గూంజ్ కు నిత్యం వచ్చే వందలాది ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ%శీ%, జ్యమద్ ఖాన్,కొమ్ము కృష్ణ, నర్సింహులు,ప్రదీప్ మరోటీయ,భరత్ లోహటి, వాసు,మనీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ లో పెన్షన్ రాక బాధతో వృద్ధురాలు మృతి



మాడ్గుల మే 04 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో గత 8 యేండ్లుగా అర్వత ఉండి అటు వితంతు ఇటు వృద్యాప పెన్షన్ కు నోచుకోక శనివారం అకస్మాత్తుగా వృద్ధురాలు బాధతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మాదాసు రాములమ్మ (74)భర్త నరసింహ గత ఎనిమిది యేండ్ల నుండి అర్వత ఉండి వితంతు పెన్షన్ కోసం సంబంధిత అధికారులకు, గతంలో బిఆర్ఎస్ నాయకులకు,ప్రస్తుత కాంగ్రెస్ నాయకులకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న అటు ప్రభుత్వ అధికారులు,ఇటు స్థానిక నాయకులు స్పందించకపోవడంతో చివరికి చావే శరణ్యం అని నిర్ణయించుకున్న వృద్ధురాలు ఆ బాధతో ఆ వృద్ధురాలు మృతి చెందినట్లు విశ్వసనీయ సమాచారం.ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా భర్త మృతి చెందిన నెల వ్యవధిలోనే వితంతు పెన్షన్ భార్యకు మంజూరు చేసి ప్రభుత్వ నిబంధనలు అమలు చేసి సంబంధిత అధికారులు ఆదుకోవాలని వితంతువులు వేడుకుంటున్నారు.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



శేరిలింగంపల్లి, మే 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులను మరియు స్థానికప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే దిశగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేరుగా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్ర చేపట్టారు. రాజీవ్ గృహకల్ప పరిసర ప్రాంతల్లో విస్తృతంగా పర్యటించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గోపిచెరువులో ప్రధాన నాలా పనులు మధ్యలో నిలిపివేసిన కారణంగా కార్పొరేటర్ సందర్శించి హైడ్రా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నాలా పనులను త్వరితగతిన పూర్తిచేయమని, గోపిచెరువులో ఉన్న మురికి నీటిని తొలిగించమని ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిల్వకుండ ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని, దోమల బారి నుండి ఉపశమనవుతుందని, శాశ్వతంగా సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఎఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, సందయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ బస్వరాజ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, బసవయ్య, కుటుంబరావు, యోగేశ్వరరావు, షఫీ, నర్సింలు, సారయ్య గౌడ్, మహేందర్, కుమార్, కొండల్ రెడ్డి, రవీందర్, మల్లికార్జున, శివ, గోపాల్, నారాయణ, కమలాకర్, బాబ్జి, శాంతరావు, రాములు, మహిళలు సుజాత, కుమారి, సుధారాణి, లక్ష్మి, జయ, జయలక్ష్మి, సునీత, ఛాయదేవి, సౌజన్య, సత్యవతి, గౌసియా స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాల గొప్పతనం చాటుతున్న బేరి రాంచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 04 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఆర్యవైశ్య సంఘం మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాశెట్టి ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో వాసవి మాత పూజ మరియు గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు ఆర్ సి పురం అమీన్పూర్ బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి యొక్క గోశాల వద్ద రామకృష్ణ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రభాకర్ గుప్త మరియు రామకృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గోపూజ గరుకు స్థంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగోవులకు మేత సరఫరా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. ఈరోజు బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఆర్యవైశ్య సంఘం రామకృష్ణ నగర్ అధ్యక్షులు దూదిపర్తి నాగమల్లేశ్వరరావువైశ్య సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో గోవు పూజ కార్యక్రమం గొప్పగా జరిపించడం జరిగింది. గో పూజ గరుకు స్తంభం ప్రతిష్ట కార్యక్రమానికిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ఘనంగా గోమాత పూజ చేసి గురుక స్తంభం ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం గోపూజ చేయడం జరిగింది. ప్రభాకర్ ని బెరీ రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ముఖ్య విషయం ప్రభాకర్ గుప్తా గోశాలకు డీసీఎం నిండుగారూ.15000 పశుగ్రాసం పచ్చి గడ్డి గోవులకు మేతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కె నగర్ కాలనీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు మరియు ప్రభాకర్ గుప్తా బేరీ రామచంద్ర యాదవ్ కి ఆహ్వానం పలుకుతూ స్వాగతం చెప్పి పూజలో పాల్గొన్నందుకు రామ్ చందర్ కి బృందంలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. గోమాత పూజ గరుక స్తంభం ప్రతిష్టసందర్భాన్ని పురస్కరించుకొని బేరీరామచందర్ యాదవ్ మాట్లాడుతూ మన పెద్దలు తాతల కాలంలో మనుషుల కంటే ఆవులే ఎక్కువగా ఉండేవి నాగలి దున్నటానికి ఎద్దులు పాడి పంటలతో పల్లేలు గ్రామీణ ప్రాంత ప్రజలు జీవనాధారం చేసుకొని బ్రతికే వారు. ట్రాక్టర్లు మరియు మిషనరీస్ వచ్చిన తర్వాత గోవులకు దుక్కి దున్నే ఎద్దులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది దేవాలయాల వద్ద గోశాలలు ఉండడం తప్ప పాడి పరిశ్రమగా జెర్సీ ఆవులు జెర్సీ గేదెలను పెంచడం జరుగుతుంది. కావున భేరి రామచంద్ర యాదవ్ గోశాలలో అయినా గోవులను పెంచాలని మన హిందూ ధర్మం ప్రకారం గోపూజ చేయడం ఎంతో ఆనందకరమైన విషయం ఈరోజు ప్రభాకర్ గుప్తా మరియు కాలనీ అధ్యక్షులు తీసుకున్న నిర్ణయానికి అభినందించారు. గృహప్రవేశాలకు తప్ప గోవులు పెంచడం ఇష్టపడడం లేదు. ఇకముందు కూడా మంచి పనులు చేయాలని ఇలాంటి పూజలు హిందూ ధర్మాన్ని పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయాలని ఆశిస్తూ ప్రభాకర్ గుప్తా కి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గుప్త తో పాటు ముఖ్యఅతిథి బేరి రామచంద్ర యాదవ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు పృథ్వీ గుప్తా దిష్టి కార్గిని సెక్రెటరీ మాసిట్టి ప్రభాకర్ గుప్తా ఆయా డిస్టిక్ మహిళా విభాగం సిల్వర్ రేఖ ఆంజనేయ సెక్రెటరీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు బాదం సాయిబాబా వెంకట గురు ప్రసాద్ కె వి కొత్త రాజు రఘురాం నూకల సుబ్రమణ్యం నాగేశ్వరరావు శివ కుర్తి రాజు అనేకమంది పాల్గొని పూజా కార్యక్రమం సఫలం చేయడం జరిగింది భక్తులందరికీ పాల్గొన్న వారికి గోరక్షక బ్యాడ్జీలతో సత్కారం చేయడం గొప్ప విశేషం అభిమానులు పెద్దలు కాలనీవాసులు అందరూ హాజరై గోమాత పూజా కార్యక్రమం గరుక స్తంభ ప్రతిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం సంపూర్ణం చేయడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.